సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 21 । మే । 2024 । పేజీలు : 10



## అంగ రంగ వైభవంగా చక్ర తీర్థోత్సవం చక్రస్నానం, ధ్వజ అవరోహణం



2లో




# సాగుకు సై....

## విత్తన కొనుగోలుపై దృష్టి

## వరి, పత్తి పైనే ఆశలు

## ఏటా పెరుగుతున్న పత్తి విత్తన ధరలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 20, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా వరి కోతలు ముగిశాయి. ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు చేరాయి. రోహిణి కార్తె ఈ నెల 25న ప్రవేశిస్తుంది. రుతు పవనాల చల్లని కబురు అప్పుడే దరి చేరుతోంది. ఈ నేపథ్యంలో సాగుకు రైతులు సన్నద్ధమ వుతున్నారు. ఇప్పటికే చేలల్లో పంట వ్యర్థాలను పూర్తిగా ఏరి వేసి దుక్కలు దున్ని చదును చేస్తున్నారు. పేడను పొలాలకు తరిలించడం , సేంద్రియ ఎరువులు చల్లుకోవ డం, వేసివి దుక్కులు దున్నకాలు మొదలయ్యాయి. ఈసారి తొల కరి జల్లులు ముందుగానే పడుతాయని అంచనా వేస్తున్నారు. తొలకరి పలకరించగానే వానకాలం మిగతా 2లో..

## రైతాంగాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రిని మంత్రులను కలిసిన ఎమ్మెల్యే గండ్ర



2లో



2లో

## ఏసీబీకి చిక్కిన కమలాపూర్ తహశీల్దార్

## హాశిష్ మత్తు మందుతో పోలీసులకు పట్టుబడిన అంతర్ రాష్ట్ర స్మగ్లర్




2లో



## రైతాంగాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసిన ఎమ్మెల్యే గండ్ర


భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 20 మేజర్ న్యూస్: అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం వినతిపత్రం అందజేశారు. మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షం కారణంగా భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో దెబ్బతిన్న వరి పంటలకు నష్టపరిహారం అందించి నియోజకవర్గ రైతులను ఆదుకోవాలని తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను కలిసి నియోజకవర్గ పరిస్థితిని వివరించారు.

## హాశిష్ మత్తు మందుతో పోలీసులకు పట్టుబడిన అంతర్ రాష్ట్ర స్మగ్లర్



వరంగల్ టౌన్, మే 20, మేజర్ న్యూస్: అతి ప్రమాదకర మైన హాశిష్ మత్తు మందును స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర స్మగ్లర్ ను మట్టేవాడ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుడు నుండి సుమారు 4లక్షల 50వేల రూపాయల విలువైన తొమ్మిది వందల గ్రాముల గంజాయి ఆకుతో తయారు చేసిన హాశిష్ మత్తు పదార్థాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ కు సంబంధించి వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు అంతర్ రాష్ట్ర స్మగ్లర్ ₹కాకినాడ జిల్లా, ఏళేశ్వరం ఎర్రవరం కు చెందిన చింతల వెంకట రాజు అలియాస్ బాబీ ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థంతో హంటర్ రోడ్ లోని ఏడు మోరిల ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో మట్టేవాడ పోలీసులు తెలంగాణ నార్కోటిక్ అనాలసిస్ విభాగం అధికారులతో కలిసి మత్తు పదార్థంను విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా నిందితుడి వద్ద నిషేధిత మత్తు పదార్థం హాశిష్ గుర్తించినట్లు తెలిపారు. పంచుల సమక్షంలో మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎసిపి నందిరాం నాయక్ తెలిపారు.

## ఏసీబీకి చిక్కిన కమలాపూర్ తహశీల్దార్



కమలాపూర్, మే 20, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కమలాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన కసరబోయినన గోపాల్ దగ్గర విరాసత్ రిజిస్ట్రేషన్ కోసం 30 వేలు డిమాండ్ చేయగా కంప్యూటర్ ఆపరేటర్ కు 5వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తహశీల్దార్ మాధవి 4వేలు, ధరణి ఆపరేటర్ 1000 తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సదరు అధికారి పై అనేక ఆరోపణలు ఉన్నా యని ఏసీబీ అధికారులు తెలిపారు.

# సాగుకు సై....

మొదటి పేజీ తరువాయి..

సీజన్ మొదలవుతుంది. ఈ నేపథ్యంలో ఇప్పటి నుండే విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు సిద్ధం అవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో రైతులు వర్షాధారంతో పాటు బావులు, బోర్ల పై ఆధార పడి పంటలు వేస్తున్నారు. ఈ సారి నైరుతి రుతు పవనాలు ముందుగానే వస్తాయనే సంకేతాలు రావడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాల అవసరాలను ముందే గుర్తించి వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తుంది. సకాలంలో వర్షాలు కురిస్తే ఉమ్మడి జిల్లా రైతాంగం పసిడి పంటలను పండి స్తారు. ఈ వానా కాలంలో రైతులు తమకు నచ్చిన పంటను వేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. రైతులు లక్షణంగా అంశలు లేని సేద్యానికి శ్రీకారం చుట్టనున్నారని రైతు సంఘాల నేతలు పేర్కొంటున్నారు.

### వరి, పత్తి పైనే అశలు...

ఉమ్మడి జిల్లాలో వరి, పత్తి పంట లపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. తేలిక పాటి నేలలు, నల్లరేగడి భూములు ఎక్కువగా ఉండడంతో వరి, పత్తి సాగుకు అనువైన పరిస్థితులు ఉన్నాయి. అయితే వరంగల్ , హనుమకొండ జిల్లాలో రైతులు వరి పంట తరువాత పత్తి సాగు పై రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఈ సారి పత్తి విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందని వ్యయసాయ శాఖ అధికారులు అభిప్రాయ పడుతున్నారు. గడిచిన సంవత్సరం పత్తికి మంచి ధర ఉండడం రైతులు ఈ సంవత్సరం పత్తి సాగు పై మొగ్గు చూపుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ యేడు కూడా పత్తి సాగు ను నమ్మకొని ముందుకు సాగుతున్నారు. పత్తి తరువాత మొక్క జోన్న, కందులు, పెసర్లు తదితర పంటలు తక్కువ విస్తీర్ణంలో రైతులు సాగు చేయనున్నట్లు రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా వర్షాధారంగానే సుమారు 80 శాతం మంది రైతులు పంటలు పండిస్తున్నారు. నీటి వసతి అంతంత మాత్రంగానే ఉండడంతో ప్రతి యేడు రైతులు వర్షాన్ని నమ్ముకొని పంటల సాగు ను కొనసా గిస్తున్నారు. ఈ సారి నైరుతి రుతుపవనాలు త్వరగానేవ స్తాయనే సంకేతాలతో రైతులు సాగుకు సై అంటూ సాగు సన్నద్దాన్ని మరింత వేగం పెంచారు.

### ఏటా పెరుగుతున్న పత్తి విత్తన ధరలు...

అసలే పెట్టుబడులు పెరిగి రైతులు ఆందోళన చెందుతుంటే పెరిగిన పత్తి విత్తన ధరలు మరింత భారం మోపుతున్నాయి. ఈ ఏడాది పత్తి విత్తన బ్యాగు పై రూ. 11 చొప్పున పెంచారు. కిందటేడాది ఒక్కో ప్యాకెట్ ధర రూ. 853 ఉండగా 2024 -25 వ్యవసాయ సీజన్ కు సంబంధించి పెరిగిన ధర తో కలుపుకొని 864 చేరుకుంది. ఇందుకు సంబంధించి తాజాగా వ్యవసాయ శాఖ గెజిట్ విడుదల చేసింది. ఒక్కో ప్యాకెట్ ధర రూ. 11 చొప్పున పెంచడంతో రైతుల పై అదనపు భారం పడుతుంది. 2021 సంవత్సరం లో సగటును 730 గా ఉన్న పత్తి సీడ్ ప్యాకెట్ ధర ఇప్పుడు 864 కు చేరింది.

అంటే నాలుగేళ్ల వ్యవధిలో రూ. 134 మేర ధర పెరిగింది. ప్రతి సంవత్సరం సగటున రూ. 30 చొప్పున విత్తన ప్యాకెట్ల ధరలు పెరిగిపోతున్నాయని రైతు సంఘాల నేతలు తెలిపారు. రైతాంగాన్ని విత్తన ధరలు పెరుగుదల అందోళన కలిగిస్తోంది.

## అంగ రంగ వైభవంగా చక్ర తీర్థోత్సవం

# చక్రస్నానం ధ్వజ అవరోహణం

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 20, మేజర్ న్యూస్, శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత 11 రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహోత్సవాలు సోమవారం చక్ర తీర్థోత్సవం, చక్రస్నానం, ధ్వజ అవరోహణం ఘటాభిషేకం పుష్పయాగంతో సుసంపన్న మయ్యాయి. అమ్మ వారికి ఉదయం నాలుగు గంటలకు నిత్యానికం పూర్తి చేసిన తరువాత స్నపన విధి విశేష పూజాలు నిర్వ హించి అమ్మ వారికి చూర్ణోత్సవం నిర్వహించారు. చక్ర తీర్థోత్సవం చక్రస్నానం ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో భద్రకాళి తటాకంలో నిర్వహించిన చక్రస్నానం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భేరితాడనం జరిపి ధ్వజావరోహణం చేశారు. అమ్మ వారికి శత ఘటాభిషేకం నిర్వహించి రాత్రి





పుష్పయాగంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఉభయ దాతలుగా వరంగల్, హనుమకొండ, గ్రేటర్ వరంగల్ పద్మశాలి సంఘం వారు వ్యవహరించారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ప్రముఖ వ్యాపార వేత్త గుండు ప్రభాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ఈఓ శేషు భారతి తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాలకు గ్రహణం వీడేది ఎప్పుడు..?



వెంకటాపురం నూగూరు మే 20 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నుండి నేటి పార్లమెంటు ఎన్నికలు అయిపోయే వరకు గ్రామాల్లో సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఉద్యోగులకు ఎన్నికల విధులు వాటి పేరుతోనే వారు కాలాన్ని గడిపేశారు. శాసనసభ ఎన్నికల నుంచి పార్లమెంటు ఎన్నికలు అయిపోయే దాకా కాలం వెళ్లదీశారు. అధికారుల్లో కూడా అలసత్వం ఆవహిం చిందా? ప్రభుత్వం మారడం తో ఇంత నిర్లక్ష్యమా అని చాలా గ్రామాల్లోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మురుగునీ టి పారుదల కాలువలను చూస్తే బిత్తర పోవాల్సిందే.కాలువల నిండా చెత్తాచెదారం మొలకెత్తిన గడ్డి నీరు పారకుండా అడ్డుగా ఉంది.ఇది ఏ ఒక్క గ్రామ పంచాయతీలోనే కాదు మొత్తం 18 గ్రామాలలో ఏ గ్రామాన్ని చూసినా పారిశుద్ధ్యం లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రతి వీధిలో చెత్త చెదారం చేరి ఉంది. ఇక పైపులైన్ లీకేజీ లకు అడ్డే లేదు.వేసవికాలంలో నీరును పొదుపుగా వాడండి నీరును వృధా చేయకండి అనే స్లొగన్స్ కాగితాల వరకే పరిమితమయ్యాయి. చాలా గ్రామాల్లో కనీసం వీధి దీపాలు కూడా వెలగడం లేదంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు ఫిర్యాదు చేస్తున్నారు .చీకట్లో బయటకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి వచ్చింది .ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ దానికి సరిపడా సిబ్బంది ఉన్నప్పటికీ విధుల పట్ల ఈ నిర్లక్ష్యం ఎందుకు? దేనికి డబ్బు పెట్టాల్సిన అవసరం లేదు. ఉన్న పారిశుద్ధ్య కార్మికుల తోటే ,పనులు చేయించాల్సిన పంచాయతీ కార్యదర్శుల పనితనం కనిపించడం లేదు. ఇష్టానుసారంగా వెలుస్తున్న నిర్మాణాలు గ్రామీణ ప్రాంతాల్లో నూతన నిర్మాణాలు రోడ్లను ఆక్రమించుకునే విధంగా జరుగుతున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులపై అజమాయిషీ లేకన లేదంటే ఎలా ఉన్నా నడుస్తదిలే అని నిర్లక్ష్యమా! వచ్చేది వర్షాకాలం ఇదే పరిస్థితి కొనసాగితే దోమల బెడద విపరీతంగా ఉండి సంపాదించిన సగం సొమ్ము కంటే ఎక్కువగా ఆసుపత్రుల పాలు అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. చిన్న చిన్న గోతులను కూడా పూడ్చుకోలేని పరిస్థితుల్లో గ్రామపంచాయతీలు ఉన్నాయా? ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రామ పంచాయతీ నిధులు ఎందుకు రావడం లేదు. పుట్టెడు సమస్యలతో గ్రామాలు కొట్టుమిట్టాడుతుంటే పరిపాలించే సర్పంచుల కాలం పోయి ప్రత్యేక అధికారుల కాలం వచ్చినా ఎందుకు కనీస అవసరాల పైన వారు దృష్టి పెట్టడం లేదని విమర్శ ఉంది.పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో గ్రామాల పరిస్థితి ఏంటి ఇక గ్రామాలకు గ్రహణం పట్టినట్లే అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సిపిఐ పోరాటంతో కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు



కేసముద్రం, మే 20 ,మేజర్ న్యూస్ (సూర్య): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు సౌకర్యాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం వలన కూలీలకు అధికారులు కనీస సౌకర్యాలు కల్పించారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ అమీనాపురం గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, టెంటు (నీడ), ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబా టులో లేకపోవడం వలన కూలీలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పని ప్రదేశం దగ్గర వెళ్లి కూలీల సమస్యలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి పత్రికల ద్వారా తెలపడం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు సౌకర్యాలు తక్షణమే కల్పించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక చేసిన నేపథ్యంలో స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి కందిపాటి శిరీష, ఫీల్ అసిస్టెంట్ చీపిరి మల్లయ్య లు కూలీలకు సౌకర్యాలు కల్పించార న్నారు. భవిష్యత్తులో కూలీలకు ఏ సమస్యలు వచ్చిన సిపిఐ పార్టీ వారికి అండగా ఉండి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. కనీససౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసిన సిపిఐ పార్టీకి, అధికారులకు కూలీలు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



కేసముద్రం, మే 20,మేజర్ న్యూస్ (సూర్య):2023-24 విద్యా సంవత్సరం మార్చి నెలలో నిర్వహించిన 10వ, తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత సాధించని విద్యార్థుల కోసం కేసముద్రం స్టేషన్ లోని జడ్పీ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సోమవారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పబ్బరాజు రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ రామారావు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఎంతవరకు ఉపయోగపడు తున్నాయనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యా యులు ప్రత్యేక తరగతులకు హాజరై విద్యార్థుల సందేహాలను తీరుస్తున్నారా లేదా అనే విషయాన్ని సైతం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు, ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేసముద్రం, మే 20 ,మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు బర్త్ డే కేక్ కట్ చేసి,మానుకోట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, జిల్లా సాధకుడు, తన జీవితం ప్రజలకే అంకితం అని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచు కుంటున్న నిరాడంబరుడు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని భగవంతుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్, బొబ్బిలి మహేందర్ రెడ్డి, కొమ్ము రాహుల్,కూన భద్రాద్రి, సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, లింగాల పిచ్చయ్య,పనికర కొమురయ్య, ఎన్నామల ప్రభాకర్, మేకల సురేష్, మిట్ట గడపల మహేందర్, ధరావత్ భీమా నాయక్, పందుల సంజీవ, బుర్ర కుమార్,కుమారస్వామి,తారా సింగ్, కుమార్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

### చల్లా యువసేన మండల అధ్యక్షులు మంద రాజేందర్



గీసుగొండ మే20 మేజర్ న్యూస్ (సూర్య) పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ మండలంలోని ఆరెపల్లి,హార్జ్యతండా గ్రామల్లో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం మండల ఎమ్మెల్సీ క్లస్టర్ ఇంచార్జి,చల్లా యువసేన మండల అధ్యక్షులు మంద రాజేందర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మంద రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో ఆయాగ్రామాల గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్,నరేష్, వీరన్న,తిరుపతి,ముఖ్య నాయకులు కమలాకర్,రాజు,హరి,రాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల సన్నాహక సమావేశం



పెద్ద వంగర20 సూర్య మేజర్ న్యూస్: ఈరోజు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మరియు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల అశోక్ రెడ్డి,లేగా రాం మోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా నాయకులు రంగు రాములు,దొంగరి మహేందర్,రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ,మోడపల్లి సోమన్న,మండల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్,బొమ్మనబోయిన సుధాకర్,దుంపల సంపత్, సత్తెన్న,గడ్డం నరేందర్, శ్రీకాంత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డ తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు



గీసుగొండ మే20 మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ బిడ్డ తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు వజ్ర రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సామాన్య ప్రజలకోసం నిరంతరం పోరాడుతూ,వారి సమస్యలను పరిష్కారం చేసేలా మల్లన్న ఎంతో కృషి చేశాడని,గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తూ వారికి అండగా నిలిచిన ఉన్న బీసీ బిడ్డ తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుదాం

### బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి



కురవి మే 20, మేజర్ న్యూస్ (సూర్య):మే 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల బిఆర్ఎస్ ఎమ్మెల్సి అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి బిఆర్ఎస్ సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి అన్నారు.సోమవారం రాకేష్ రెడ్డి కి మద్దతుగా కురవి మండలం నేరడ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, పట్టభద్రులు నూకల అనిల్, జక్కుల సందీప్,మడూరి యాకయ్య,జక్కుల రమేష్, జక్కుల లింగన్న, భిక్షపతి, సాధిక్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల సభకు మల్లన్నను పంపాలి



### ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ యాకయ్య

## పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను ఆశీర్వదించండి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట మే 20 (సూర్య మేజర్ న్యూస్): పెద్దల సభకు తీన్మార్ మల్లన్నను పంపాలని ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ యాకయ్య పట్ట భద్రులు, మేధావులు, యువకులను కోరారు. చెన్నారావు పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రజా సమస్యల పైన అను నిత్యం ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పట్ట భద్రులు, మేధావులు, యువకులను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ పేద ప్రజలకు అండగా ఉండే మల్లన్నను శాసన మండలి కి పంపాలని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, ఆక్రమాలను ప్రజలకు తెలియ చేసి బిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడం లో కీలక పాత్ర పోషించాడని అన్నారు.ఎంతో మంది యువకులకు అండగా ఉండి పేద విద్యార్థుల పై చదువులకు అండగా ఉన్న వ్యక్తి మల్లన్న అని ఆయనను భారీ మెజారిటీతో గెలిపిస్తే పెద్దల సభలో విద్యార్థులు, మేధావులు, పట్టబద్రుల కోసం కృషి చేస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, నాయకులు బొంత శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, జోరు వీరయ్య, కుండె కుమార స్వామి, చేవ్వ వెంకన్న, కేతిడి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్సీ ని సందర్శించిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ అంబరీష్

కేసముద్రం, మే 20 ,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం మహబూబా బాద్ జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ అంబరీష సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ లోని వివిధ రికార్డులను ఆయన పరిశీలించారు.అనంతరం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ అంబరీష మాట్లాడుతూ... వైద్యులు, వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో



కృష్ణార్జున, ఎస్ యు ఓ శ్రీనివాస్, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ టి.నంబి కిషోర్,డాక్టర్ కె. శివరాం తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఇంటర్ సిటీ, మణుగూరు ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కోసం రైల్వే అధికారులకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కేసముద్రం, మే 20 ,మేజర్ న్యూస్ (సూర్య): ప్రయాణికుల సౌకర్యార్థం కేసముద్రం రైల్వే స్టేషన్లో ఇంటర్ సిటీ, మణుగూరు ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కల్పించాలని,అదేవిధంగా ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్ ఫామ్ లపై కోచ్ డిస్ ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్ష పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టౌన్ అధ్యక్షులు రావుల మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, జిల్లా నాయకులు బండారు దయాకర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి,సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ తదితరుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో చీఫ్ కమర్షియల్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా సంబంధిత రైల్వే అధికారి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ...కేసముద్రం రైల్వే స్టేషన్ లో ఇంటర్ సిటీ, మణుగూరు ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,టౌన్ అధ్యక్షులు రావుల మురళి, జిల్లా నాయకులు బండారు దయాకర్,కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి చిదురాల వసంతరావు, కాంగ్రెస్ నాయకులు బనిశెట్టి వెంకటేష్,మూల భూలోక రెడ్డి, జున్నుతుల దేవేందర్ రెడ్డి, పోలేపల్లి పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఫిర్యాదులపై సత్వర పరిష్కారం చూపాలి... ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



భూపాలపల్లి రూరల్ మే 20 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి, ఫిర్యాదులపై సత్వర పరిష్కారం చూపాలి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 15 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాకాలకు ఆయన ఆదేశించారు. శాఖలవారీగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు రాకేష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి



చెన్నారావుపేట మే 20 (సూర్య మేజర్ న్యూస్): బిఆర్ఎస్ బలపరిచిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మండల బిఆర్ఎస్ నాయకులు కోరారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బలపరిచిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డోర్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. కాంగ్రెస్ ఏర్పడిన 100 రోజుల్లోనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డీఎస్సీ నోటిఫికేషన్, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వటంలో విఫలమైన కాంగ్రెస్ పై గర్జించి ప్రశ్నించే గుణం కలిగిన వ్యక్తి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టుబద్రుల బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డికి మద్దతుగా ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జడ్పీటీసీ బుర్రి తిరుపతి, బోడ బద్దు నాయక్, అనుముల కుమారస్వామి మండల నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి, మూడు రమేష్ నాయక్, రాసమల్ల సతీష్, జున్నుతుల శ్రీధర్ రెడ్డి, మొగిలి కేశవరెడ్డి, బుర్ర సుదర్శన్ గౌడ్, పసునూరి నవీన్, వాకిటి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## దంత వైద్యశాలను ప్రారంభించిన సీఐ ముస్క రాజు,ఎస్ఐ నాగరాజు



స్టేషన్ ఘనపూర్,మే20,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా డాక్టర్ గాండ్ల వినీత్ డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినీత్ డెంటల్ అండ్ రీప్లాంట్ సెంటర్ ను స్థానిక సీఐ ముస్క రాజు,ఎస్సై నాగరాజులు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రిలకు వెళ్లి దంత పరీక్షలు చేయించుకోడానికి ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు అందుబాటులో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ వినీత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో దంత సమస్యలతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉండి అందిస్తానన్నారు.క్లినిక్ నూతన ప్రారంభోత్సవ సందర్భంగా నెలరోజులపాటు ఫ్రీ కన్సల్టేషన్ సదుపాయంతో చికిత్స అందించబడునని పేర్కొన్నారు. ఎత్తు పళ్ళ సరి చేయు క్లిప్పులు, సందు, పిప్పిళ్ళ పళ్లు, పళ్ళు లేని వారికి పూర్తి పళ్ళ సెట్టు అత్యాధునిక పరికరాలతో చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గన్ను నర్సింహులు,గాండ్ల మల్లేషంసుజాత,గాండ్ల శోభన్ బాబు,గాండ్ల రాజు,సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



వెంకటాపురం నూగూరు మే 20 మేజర్ న్యూస్ సూర్య ములుగు జిల్లా వెంకటాపురం మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వివిధ ఎరువులు, పురుగుల మందుల దుకాణాలు, పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని వివిధ ఫెర్టిలైజర్స్ దుకాణాలతో పాట విత్తనాల షాప్ లో తనిఖీ చేశారు. ఆయా దుకాణాలో విత్తనాలు, ఎరువుల స్టాక్ను, రికార్డులను పరిశీలించారు. అలాగే ఎరువులు, విత్తనాలకు సంబంధించిన నాణ్యతను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ. నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్టులు నమోదు చేస్తామని అన్నారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రశీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. ఈ రశీదులను పంట కాలం పూర్తి అయ్యే వరకు రైతులు భద్రంగా దాచిపెట్టుకోవాలని అన్నారు. పంట నష్టపరిహారం కావాలంటే ఈ రశీదులు తప్పని సరి అని అన్నారు. అదేవిధంగా ఫెర్టిలైజర్ దుకాణాల వారు విధిగా స్టాక్స్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు.

# తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి

**నర్సంపేట యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్**



చెన్నారావుపేట మే 20 (సూర్య మేజర్ న్యూస్): ఈ నెల 27 న జరగ నున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్య ప్రజలకోసం నిరంతరం పోరాడుతూ వారి సమస్యలను పరిష్కారం చేసేలా మల్లన్న ఎంతో కృషి చేశాడన్నారు. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు వివరిస్తూ వారికి అండగా నిలిచిన తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం**



కురవి మే 20, మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి నల్లగొండ– వరంగల్– ఖమ్మం జిల్లాల కాంగ్రెస్ పార్టీ వామ పక్షాలు బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం అన్నారు.సోమ వారం కురవి మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షులు రాజేంద్రకుమార్ ఆద్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్,ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీను,ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్,సీనియర్ నాయకులు బెడద విశ్వనాథం,ఎర్ర నాగేశ్వరరావు,బాదెవీరభద్రం, బెడద కృష్ణమూర్తి, కంచం నాగరాజు, యూత్ మండల నాయకులు దయ్యాల శ్రీధర్, చెరుకుపల్లి మోహన్, కాట్యాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## శరత్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటిపరిక్షలు



గీసుగొండ మే20 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవరణంలో వరంగల్ లోని శరత్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాంపు కోఆర్డినేటర్ గుంషావలి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా గీసుగొండలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించామని, అవసరం ఉన్నవారికి ఆపరేషన్ చేయాలని సూచించినట్లు తెలిపారు.హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ,ఈ.హెచ్.ఎస్ సౌకర్యం ఉందని,కంటి సమస్యలు ఉన్నవారు శరత్ ఐ హాస్పిటల్ లో సంప్రదించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆప్టోమెట్రీ డాక్టర్ కల్పన,కమ్యూనిటీ హెల్త్ వర్కర్ రూపాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించండి

**జూలూరి లెనిన్ గౌడ్**



గీసుగొండ మే20 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని కొమ్మాల గ్రామంలో పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ – ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఉపఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూలూరి లెనిన్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవిత రవీంద్రా రెడ్డి,ఉప సర్పంచ్ నాగయ్య, ఎల్లస్వామి,తిరుమలేష్,శివ,రాజు, నరేష్,ప్రశాంత్ ప్రవీణ్, పవన్, రమేష్, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి రూరల్ మే 20 మేజర్ న్యూస్ సూర్య: ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది పిర్యాదుదారుల నుంచి ఎస్పీ కిరణ్ ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులు సత్వరంగా పరిష్కరించాలని వారు ఆదేశించారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా అధికారులు బాధితులకు అండగా నిలవాలన్నారు. సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పి కిరణ్ ఖరే పోలీసు అధికారులను ఆదేశించారు.

## హనుమాన్ దీక్షా స్వాములకు భిక్ష ఏర్పాటు



గీసుగొండ మే20 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హనుమాన్ దీక్షా స్వాములకు కాంగ్రెస్ నాయకులు తాటికొండ నరేందర్ ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండటానికి ఆంజనేయ స్వామిని వేడుకున్నానని,అందులో భాగంగా హనుమాన్ దీక్షా స్వాములకు భిక్ష ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### రైతులు ఆందోళన చెందవద్దు

### వరంగల్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట మే 20 (సూర్య మేజర్ న్యూస్): తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని వరంగల్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్, సొసైటీ డైరెక్టర్ మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. వర్షానికి ధాన్యం తడిసిందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు సూచించారు. తడిచిన ధాన్యాన్ని నాణ్యత లోపంతో రైతులను రైసు మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇబ్బందులు పెడితే తగిన చర్యలు తప్పవని అన్నారు. రైతుల పక్షాన కాంగ్రెస్ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.

ములుగు, సూర్యప్రతినిధి మే 20 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (09), ఉద్యోగాలకు సంబంధించినవి (06), పెండింగ్ బిల్లులకు సంబంధించినవి 5





మొత్తం 20 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆర్డీవో సత్యపాల్ రెడ్డితో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చంద్ర, డి డబ్ల్యూఓ స్వర్ణలత లేనినా, ఎల్ డి ఎం రాజ్ కుమార్, సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలి

పర్వతగిరి (మే 20) సూర్య న్యూస్: నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికల సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ మంత్రివర్యులు ఆదేశాల మేరకు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మార్గం బిక్షపతి వర్ధన్నపేట జడ్పీటీసీ, మెడిశెట్టి రాములు మాజీ జడ్పీటీసీ హాజరు అయినారు. పర్వతగిరి మండలంలో 1742 గ్రాడ్యుయేట్ ఓటరులు ఉన్నారు గ్రామాల వారిగా గ్రాడ్యుయేట్ ఓటరులను ఏకం చేసే విషయమై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామాల వారిగా గ్రాడ్యుయేట్ ఓటరులను కలిసి మన బిఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేసారు. ఈ సమావేశంలో మోటాబోతుల మనోజ్ కుమార్ పర్వతగిరి సొసైటీ చైర్మన్, లునవత్ కమల -పంతులు ఎంపీపీ, చిన్నపాక శ్రీనివాస్ కల్లెడ మాజీ సర్పంచ్, మాడుగుల రాజు ఎంపీటీసీ, ఎర్రవ్వల శ్రీనివాస్ మాజీ సర్పంచ్, కరిమిళ్ల దుర్గారావు బిఆర్ఎస్ నాయకులు, గొనె సంపత్, ఆమడగాని రాజు యాదవ్, బానోత్ వెంకన్న, మాజీ సర్పంచులు , బుర్ర శ్యామ్ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు,బొట్ల భాస్కర్ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్



ధర్నోజు దేవేంద్ర చారి మాజీ ఉప సర్పంచ్ చింత నెక్కొండ, చింతల శ్రీనివాస్ కాంటెం యాకంతం, మాసాని వెంకట్, పిట్టల రాజు, మహమ్మద్ రఫీ, రాపాక రాజశేఖర్, హరీష్, బర్ల రాజశేఖర్, కందికట్ల ప్రవీణ్, రాపాక మధు, పింది వెంకటేశ్వర్లు, బర్ల యాకయ్య, దౌలతనగర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు మండల నాయకులు మాజీ సర్పంచులు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు, మండల నాయకులు తదితరులు పాలుగొన్నారు.

# క్రీడాలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి రఘు

భూపాలపల్లి రూరల్ మే 20 మేజర్ న్యూస్ సూర్య: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని జిల్లా యువజన , క్రీడల శాఖఅధికారి రఘు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహిస్తున్న తైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపును సోమవారం జిల్లా యువజన, క్రీడల





శాఖ అధికారి రఘు పరిశీలించి క్రీడా కారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ పట్టుదల కృషి ఉంటే దేన్నైనా సాధించవచ్చని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు రకాల క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు యువత సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమ్మర్ కోచింగ్ క్యాంపులలో శిక్షణ పొంది రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కబడ్డీ కోచ్ శ్రీనివాస్, తైక్వాండో డిస్టిక్ కోచ్ కె దిలీప్ కుమార్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వేలేరు లో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం



## బిఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించండి

## తీన్మార్ మల్లన్న ఒక దొంగ అంతకంటే గజదొంగ కడియం శ్రీహరి

## మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య

వేలేరు మే 20(మేజర్ న్యూస్ సూర్య): వేలేరు.:మండల కేంద్రంలోని లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ సంధ్య భూపతి రాజు నివాసం లో మండల అధ్యక్షుడు మరిజే నర్సింగరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య మరియు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శ్రీ సుంకే రవీందర్ పాల్గొన్నారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ ఈ ఉప ఎన్నికలో నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్న ఒక బ్లాక్ మెయిలర్ అతన్ని పట్టభద్రులు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరుకావున మన పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించు కుంటే...పట్టభద్రుల గొంతులో గొంతుకయి, విద్యావంతుల గౌరవాన్ని పెంచుతారు. పట్టభద్రుల తీర్పు సమాజానికి ఒక మార్గదర్శకాలుగా ఉండాలి. మెరిట్ కు రాజకీయాల్లో స్థానం ఉంటుంది. కానీ, మ్యానిపులేషన్ కు ఆదరణ ఉండదని నిరూపించాలి. ఏనుగుల రాకేష్ రెడ్డి సామాన్య కుటుంబం నుండి కష్టపడి చదువుకొని, ఉన్నత ఉద్యోగాలు త్యాగం చేసి,12 ఏండ్లు గా ప్రత్యేక రాజకీయాల్లో ప్రజా సమస్యలపై కొట్లాడుతూ ప్రతి సమస్యపై స్పష్టమైన అవగాహన, విజన్ ఉన్న వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడ్డి అని నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, రాజకీయాల్లో ఒడిదుడుగులను దగ్గరుండి చూసారు. కాబట్టి సమస్య పరిస్కారం మార్గం తెలుసు కాబట్టి నిరుద్యోగుల గురించి ప్రభుత్వం పై కొట్లాడే శక్తి ఏనుగుల రాకేష్ రెడ్డి కి ఉందని.ఈ నెల 27 న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 3 పైన మీ అమూల్య ఓటు వేసి గెలుపించాలి అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ చాడ సరిత రెడ్డి వైస్ యం. పి. పి ఆంగోతు సంపత్,కో ఆప్షన్ సభ్యుడు జానీ,మాజి సర్పంచ్ కాగిత మాధవరెడ్డి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ జోగు ప్రసాద్, మండల యూత్ అధ్యక్షుడు గోవింద సురేష్, సూత్రపు సంపత్, కొయ్యడ మహేందర్, సాంబయ్య మండల బిఆర్ఎస్ పార్టీ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, పట్టభద్రులు, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పోస్టల్ బ్యాలెట్ కోసం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ప్రారంభం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 20, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగ పట్టభద్రులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఓటు హక్కును బాధ్యతగా ఈ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ మేరకు ఎన్నికల విధులు నిర్వహించే పట్టభద్రుల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫార్మ్-12 ద్వారా ఎన్నికల విధుల ఉత్తర్వుల కాపీతో పాటుగా ఎపిక్ కార్డ్ జిరాక్స్ ను జత చేసి ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు శంకర్ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జలబిందెలతో గంగమ్మ బోనాలు

## అంగరంగ వైభవంగా గంగమ్మ ఉత్సవం

తొర్రూర్ మే20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని గుర్తురు గ్రామంలో గంగపుత్రుల ఆరాధ్య దైవంశ్రీ గంగమ్మ తల్లికిసోమవారంఅంగరంగ వైభవంగా వేద పండితులు కర్ణాకరచారి వేదమంత్రోత్సవంతోగంగపుత్ర సంఘం ఆధ్వర్యంలోజల బిందెలతోడప్పు చప్పులతోఅభిషేకాలు చేసిహోమం కాల్చిఒడి బియ్యం పోసిబోనాలు చెల్లించారు. అనంతరంగంగపుత్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులుపిల్లి శ్రీనివాస్,సింగరంశ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని చెరువులునిండి పాడి పంట లుపండి గ్రామం దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పిల్లి నాగరాజు,మాజీ సొసైటీ అధ్యక్షులుసింగరం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సింగరంకుమార్, సొసైటీ సంఘ డైరెక్టర్లు ,గంగపుత్ర సభ్యులు తదితరులు ఉన్నారు.







# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 20, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ అడ్వానస్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఏసీపీ అంకిత్ కుమార్ శంక్వార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇంటర్మీడియట్ అడ్వానస్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 24 నుంచి జూన్ 1 వరకు జరిగే ఇంటర్ అడ్వానస్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 11 సెంటర్లలో మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 1879, ఒకేషనల్ విద్యార్థులు 505కు మొత్తం 2384 మంది విద్యార్థులు కాగా, రెండవ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 1230, ఒకేషనల్ విద్యార్థులు 376కు మొత్తం 1606 మంది విద్యార్థులకు గాను, మొత్తంగా 3990 మంది మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అలాగే మొదటి ఏడాది విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు కాగా, రెండవ ఏడాది విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. అదే విధంగా ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 4 నుంచి 8వ తేదీ వరకు ఒక సెంటర్ లో జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు కాగా, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతాయని వివరించారు. ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఒక సిట్టింగ్ స్క్వాడ్ టీమ్ లను నియమించాలన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఫస్ట్ ఏయిడ్ కిట్ అందుబాటులో ఉండాలని, ఒక ఏఎన్ఎం, ఒక ఆశ వర్కర్ ను నియమించాలన్నారు. మండలాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల రూం ల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఐఈఓ ఆంజనేయరాజు, ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, డీఈఓ రాము, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 20, మేజర్ న్యూస్: ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల కు ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రత ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు స్ట్రాంగ్ రూమ్ లు మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. ఆయన పులి రమేష్ , పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

## బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

పరకాల ,మే 20 , మేజర్ న్యూస్: ఈనెల 27న జరిగే వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రులు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో డాక్టర్ కాళి ప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో నరేంద్ర మోడికి పార్లమెంటు ఎన్నికల్లో విశేష ఆదరణ లభించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 ఎంపీ సీట్లకు పైగా గెలుస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ 2 లక్షల మెజార్టీతో గెలవబోతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో వాటిని నెరవేర్చే దాఖలాలు కానరావడం లేదన్నారు. అకాల వర్షాల కారణంగా పంటచేళ్లలో వరి ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన






వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం 500 రూపాయల బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులకు పట్టభద్రులు ఓటు వేస్తే నిరుద్యోగ ఉద్యోగ సమస్యలపై వీరు పెద్దల సభలో ప్రశ్నించే అవకాశం లేదన్నారు. భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యపై, ఉద్యోగుల సమస్యలపై ప్రజా సమస్యలపై శాసనమండలిలో చర్చకు రావాలంటే బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టభద్రులు సరైన నిర్ణయం తీసుకొని ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతి లాల్ ,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ మేకల రాజవీరు ,కార్యదర్శి ఎర్రం రామన్న ,మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య ,పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం,మహిళా మోర్చా అధ్యక్షురాలు వెలిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

# సకలంలో ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలి




## అదనపు కలెక్టర్ పి.శ్రీజ

ములుగు, సూర్యప్రతినిధి మే 20 (మేజర్ న్యూస్): ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు సకలంలో డబ్బులు చెల్లించే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు పి.శ్రీజ డిఆర్ డిఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనిలో కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలని, దినసరి వేతనం 250 రూపాయలు కల్పించే విధంగా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పనుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని, అర్హతలు ఉన్న వారందరికీ పనులు కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను ఫీల్ కు వెళ్లి తనిఖీ చేయాలని , ఎలాంటి అవకతవకులు లేకుండా ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న కూలీల లెక్కలు ఉండాలని ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో కూలీలకు తాగునీరు, ఎండ వేడిమి తగలకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకట నారాయణ , ఎంపీడీవో లు, ఎపిఒ లు , ఈసిలు, టెక్నికల్ అసిస్టెంట్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మించి వదిలేశారు

## సిగ్నల్ రాక ప్రజల ఇబ్బందులు

చిట్యాల మే 20 మేజర్ న్యూస్: ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మించి వదిలేయడంతో సెల్ ఫోన్ సిగ్నల్ రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తాజా మాజీ సర్పంచ్ సిద్ధంకి భాస్కర్ అన్నారు. సోమవారం అందుతండ గ్రామంలో మాట్లాడుతూ గత మూడు సంవత్సరముల క్రితం అందుకుతండ, పెంచరామి, చైన్ పాక గ్రామాల ప్రజలకు సెల్ ఫోన్ సిగ్నల్ కోసం మాజీ ఎంపీ పసునూరి దయాకర్ ను కొరగా ఎంపీ స్పందించి బిఎస్ఎన్ఎల్ టవర్ మంజూరు చేశారని అన్నారు. ప్రజల బాధలు తీరుతాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజల బాధలు తీరుతాయని అనుకున్నా మన్నారు. టవర్ నిర్మాణం జరిగి సోలార్ సెట్టింగ్. జరిగి ఆరు నెలలు అవుతున్న ఇప్పటివరకు సిగ్నల్ పాయింట్ పెట్టడం పెట్టలేదన్నారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే సిగ్నల్ పాయింట్స్ ఇప్పించి చుట్టు పక్కల గ్రామాల



ప్రజలకు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భుక్య సుజాత రాజు నాయక్, వెంచరామి మాజీ సర్పంచ్ కచ్చు మల్లేష్, స్వామి, భూక్య మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగ విత్తనాలకు మండల రైతుల ఎదురు చూపు

## ఇతర మండలాల్లోంచి రైతుల విక్రయం

పెద్దవంగర 20 సూర్య మేజర్ న్యూస్ : జిలుగ విత్తనాలకు మండల రైతులు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. భూసారం పెంచేందుకు జీలుగా, పిల్లి పెసర ఎంతో పోషక విలువైన ఎరువులు. వరి నాట్లు కొద్ది రోజుల్లో వేసేందుకు రైతులు ఉండడంతో వాతావరణం ఒక్కసారిగా మారి వర్షాలు కురుస్తున్న క్రమంలో వరి పొలాలను పొడి దుక్కులు దున్నుకొని ఉన్న రైతులు జీలుగను చల్లెందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. మండలం మొత్తంగా 20 గ్రామాలు ఉండగా వాటిలో పోచంపల్లి, పెద్దవంగర, చిన్న వంగర మూడు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ (పీఏసీఎస్)



సహాయక కేంద్రాలు, రెండు ఆగ్రోస్ కేంద్రాలు ఉన్నా. అవుతాపురంలో ఆగ్రోస్ కేంద్రంలో విక్రయాలు జరుపు తున్నా.. పెద్దవంగరలోని ఆగ్రోస్ కేంద్రం కొన్ని రోజులుగా విక్రయాలు జరుపడం లేదు. ఇన్ని షాపులు మండల వ్యాప్తంగా ఉన్నా. రైతులకు జీలుగను అందుబాటులో ఉంచడం లేదు. దాంతో చేసేది ఏమీ లేక పక్కనే ఉన్న ఇతర మండలాల్లోంచి ఎన్నో ఇబ్బందులు పడుతూ తెలిసిన రైతుల పేరా జిలుగలను రూ.1150 కొనుగోలు చేయడం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అందుబాటులోకి తేవాలని పలువురు రైతులు కోరుతున్నారు. దీనిపై ఇన్చార్జి ఏవో కుమార్ యాదవ్ ను వివరణ కోరగా ఢిల్లీ నుండి దిగుమతి జరుగుతుందని.. మండల రైతులకు రెండు రోజుల్లో విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# లక్ష్మీదేవి కుంటను సందర్శించిన ఐబి అధికారులు



చెన్నారావుపేట మే 20 (సూర్య మేజర్ న్యూస్): లక్ష్మీదేవి కుంటను ఐబి ఏఈ నితిన్ సందర్శించారు. గుంటూరు పల్లె గ్రామ శివారు లక్ష్మీదేవి కుంటను ఆయకట్టు రైతుల ఫిర్యాదు మేరకు సందర్శించి కుంట కట్టను, తూము, మత్తడివి పరిశీలించారు. గత మూడు సంవత్సరాలుగా తూము, ముత్తడిని మరమ్మత్తులు చేయించే వారే లేకుండా పోయారని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మరమ్మత్తులు చేసి సాగునీరు అందే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో ఏఈ నితిన్ మరమ్మత్తు పనులు చేపట్టడం కోసం ఎస్టిమేషన్ వేసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు భరత్, స్థానిక రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా కర్తవ్యం

## పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ మే 20 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈరోజు ప్రజల నుంచి వారి సమస్యలను తెలుసుకొని కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి కొన్ని సమస్యలను విడుదలవారీగా పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చినారు. సమస్యలు పరిష్కరించి వారి కోసం పాటుపడతామని ఝాన్సీ రాజేందర్ రెడ్డి తీసుకున్న చొరవకు ప్రజలు సంతోషం వ్యక్తం చేసి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



గీసుగొండ మే20 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన కంబాల రాంబాబు ప్రమాదంలో గాయపడి గార్డియన్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా విషయాన్ని తెలుసుకొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో మాదాసి రాంబాబు తోట కమలాకర్,కాయిత అశోక్ తధితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

## మే 24 తేదీ నుండి 31 వరకు పరీక్షలు

ములుగు, సూర్యప్రతినిధి మే 20 (మేజర్ న్యూస్): ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ అధికారులకు సూచించారు. ఈనెల 24 నుండి 31 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ ఫస్టియర్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. ములుగు జిల్లాలో 782 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 255 మంది విద్యార్థులు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామ్స్ పై సంబంధిత విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24తేదీ నుండి 31 తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను చేయాలని, పరీక్ష కేంద్రాలకు ప్రతిరోజు తాగునీటిని అందించాలని, విద్యార్థులకు మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి వైద్య సౌకర్యాలు కల్పించాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలు చేరుకునేలా బస్సులు చెప్పడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని టిఎస్ఆర్టిసి అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ములుగు జిల్లాలో 782 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం, 255 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు



రాస్తున్నారని తెలిపారు. జిల్లాలో 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ అధికారిని నియమించడం జరిగిందని, మాల్ ప్రాక్టీస్ ను అరికట్టేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఇద్దరు సభ్యులతో కూడిన సిట్టింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఆలెం అప్పయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ మేకల రంజిత్, డిపిఆర్ ఓ ఎం.డి రఫీక్, పోస్టల్ అసిస్టెంట్ ఎండి షారుక్ సోహెల్, టీఎస్ ఎన్పీడీసీఎల్ ఏఈ వెంకట్ రెడ్డి, ఎల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ ఆర్థిక సాయం

స్టేషన్ ఘనపూర్, మే20,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోని 7 వ వార్డులోని తాటికాయల రామక్క ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈసందర్భంగా సోమవారం వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, ఉపాధ్యక్షుడు మారపాక యాదగిరి, మాజీ వార్డు మెంబర్ బర్మా రాజయ్య,గ్రామ పెద్దలు మారపాక శ్రీనివాస్, మారపాక మనోహర్, బొంకురి యాదగిరి, బాణాల సమ్మయ్య, యూత్ నాయకులు తాటికొండ సంపత్, కోరుకొప్పుల మహేందర్, చొక్కం శ్రీను , నారబోయిన శ్రీనివాస్, మారపాక నగేష్, మేకల అనిల్, పులి రవి, తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కొమ్ము శ్రీకాంత్




గీసుగొండ మే20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన గుండా రమేష్ అనారోగ్య కారణంగా ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి,5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీకాంత్ అందచేశారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందికొండ రాజు, కునమల్ల అనిల్,కందికొండ రాజ్ కుమార్,ఓదెల రాజు,గుండా కొమ్మాలు,రమేష్, యంబాడి పరమేశ్వర్,తుప్పరి ఉదయ్ శంకర్,కాగిత రాజీవ్, నల్లబెల్లి. రాకేష్, కట్టమల్లు,రవి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి: బిజెపి నాయకులు



కాటారం, మే 20, మేజర్ సూర్య న్యూస్: తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి నాయకులు చల్ల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆయన బిజెపి శ్రేణులతో కలిసి మండలంలోని శంకరం పల్లి, ధన్వాడ, దేవరాంపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి రైతులకు తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, దుర్గం తిరుపతి, ఆత్మకూరి స్వామి యాదవ్, గోగుల రాజేష్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## డీఈవో ఆఫీస్‌లో ఓ మహిళ 20 రోజులుగా నేలపై కూర్చొని నిరసన



మహబూబాబాద్, టౌన్, మే 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని డీఈవో ఆఫీస్ లో ఓ మహిళ 20 రోజులుగా నేలపై కూర్చొని నిరసన తెలుపుతుంది. 2017 నుంచి ఔట్ సోర్సింగ్ అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న పార్వతి అనే మహిళా తనను కులం పేరుతో దూషిస్తున్నారని ఆరోపించింది. గిరిజన మహిళనని హేళనగా మాట్లాడుతున్నారని రెన్యువల్ లకు సంబంధించిన ఫైల్ ను డీఈవో తిరస్కరించారంటూ నిరసన చేపట్టింది.ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

